రామనామ స్మరణతో మార్మోగిన గ్రామాలు

జనగామ: బార్ అసోసియేషన్ హాల్‌లో న్యాయవాదుల పూజలు



జనగామ: బాణాపురం వేంకటేశ్వర ఆలయంలో ప్రత్యక్ష ప్రసారాన్ని వీక్షిస్తున్న భక్తులు



జనగామ: మూలబావి రామాలయంలో శ్రీరామ పారాయణం చేస్తున్న మహిళలు



జనగామ: బాలాజీనగర్‌లో బాలరాముడి వేడుకల్లో భక్తులు



రామ జన్మభూమి అయోధ్యలో నిర్మించిన మందిరంలో బాలరాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ సందర్భంగా సోమవారం జిల్లా అంతా రామమయంగా మారింది. సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దిన ఆలయాల్లో భజనలు, సంకీర్తనలు చేపట్టిన ఆలయకమిటీలు, భక్తమండలులు, బీజేపీ దాని అనుబంధ సంఘాలు ఉత్సవ విగ్రహాల ఊరేగింపు నిర్వహించాయి. భక్తులు అయోధ్య నుంచి ఎల్ఈడీ స్క్రీన్ ద్వారా ప్రత్యక్ష ప్రసారాన్ని వీక్షించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు. దీంతో ఊరూ వాడా జై శ్రీరాం నినాదాలతో పులకించాయి. ప్రతీ ఇల్లు పచ్చని తోరణాలతో పండుగ వాతావరణం అలుముకోగా సాయంకాల సమయంలో మహిళలు ఆలయాల్లో, ఇళ్ల ఎదుట దీపాలను వెలిగించారు. కాగా, పట్టణంలోని గుండ్లగడ్డ ఉమామహేశ్వర ఆలయంలో కలెక్టర్ సీహెచ్ శివలింగయ్య ప్రత్యేక పూజలు చేశారు.

– సాక్షి నెట్‌వర్క్



జనగామ: శ్రీసరస్వతి శిశు మందిర్‌లో..



జనగామ: 27వ వార్డులో ముగ్గు వేస్తున్న మహిళలు



జనగామ: జీరప్పు గడ్డ వద్ద సీతారాముల రంగవల్లికి నమస్కరిస్తున్న మహిళలు



జనగామ: పోచమ్మ టెంపుల్ వద్ద అన్నదానం..



రఘునాథపల్లి: ఆంజనేయస్వామికి పూజలు చేస్తున్న భక్తులు



జనగామ: వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయంలో శ్రీరామ ఆకృతిలో వెలిగించిన దీపాలు



దేవరుప్పుల: పెద్దమడూరులో..



నర్మెటలో..



జనగామ: పెంబర్తి రామాలయంలో..



ఘన్‌పూర్‌లో పూజలు చేస్తున్న భక్తులు



జనగామ: నెహ్రూ పార్కు వద్ద అన్నదానం



జనగామ: పాతబీటు బజారులో..



చిల్పూరు: బుగులు వేంకటేశ్వరస్వామి ఆలయంలో పూజ చేస్తున్న భక్తులు



చిల్పూరు: పల్లగుట్టలో హోమంలో పాల్గొన్న పొట్లపల్లి శ్రీధర్‌రావు



జఫర్‌గఢ్: తమ్మడపల్లిలో..



కొడకండ్లలో..



స్టేషన్‌ఘన్‌పూర్: శివునిపల్లిలో..



జనగామ: ప్రత్యక్ష ప్రసారాన్ని వీక్షిస్తున్న భక్తులు



తరిగొప్పుల: ప్రాణప్రతిష్ఠను వీక్షిస్తున్న భక్తులు



రఘునాథపల్లి: శోభా యాత్రలో భక్తులు



తరిగొప్పుల: ఉత్సవ విగ్రహాన్ని ఊరేగింపుగా తీసుకెళ్తున్న భక్తులు



బచ్చన్నపేట: పోచన్నపేట ఆలయంలో..



బచ్చన్నపేట: హనుమాన్ ఆలయం వద్ద అన్నదానం



దేవరుప్పులలో..

క్లుప్తంగా

మహిళలకు శిక్షణ ప్రారంభం

కొడకండ్ల: మండలకేంద్రంలోని మహిళా సంఘాల మహిళలకు నాబార్డు సహకారంతో లక్ష్యం స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో బ్లాక్ ప్రింటింగ్‌పై శిక్షణ కార్యక్రమాన్ని సోమవారం ఏజీఎం చంద్రశేఖర్ ప్రారంభించారు. 15 రోజుల పాటు నిర్వహించే శిక్షణ కార్యక్రమాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. సంస్థ చైర్మన్ తాళ్లూరి శంకర్, సీఈఓ లత, పద్మశాలీ సొసైటీ అధ్యక్షుడు చెన్న ఉపేందర్, రమేష్, వెంకటనారాయణ, ఉమారాణి, అన్నపూర్ణ పాల్గొన్నారు.

వేం నరేందర్‌రెడ్డిని కలిసిన రవి



జనగామ: ప్రభుత్వ ముఖ్య సలహాదారులుగా నియమితులైన మాజీ ఎమ్మెల్యే, వేం నరేందర్‌రెడ్డిని సోమవారం హైదరాబాద్‌లోని తన నివాసంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు ఉడత రవి యాదవ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించారు.

ప్రభుత్వ సలహాదారులను కలిసిన పరశురామ్

జనగామ రూరల్: ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, వేణుగోపాల్‌ను సోమవారం కరెన్సీపై అంబేడ్కర్ ఫొటో సాధన సమితి జాతీయ అధ్యక్షుడు జేరుపోతుల పరశురామ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ మేరకు వారికి గణతంత్ర దినోత్సవ వేడుకల్లో అంబేడ్కర్ ఫొటోను పెట్టాలని వినతిపత్రం అందజేశారు. రామకృష్ణ పాల్గొన్నారు.

ధరణి కమిటీ సభ్యులకు నివేదిక అందజేత



జనగామ: కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ధరణి పోర్టల్‌లో సరిదిద్దాల్సిన మార్పులు, చేర్పులకు సంబంధించి నివేదిక తయారు చేసి కమిటీ సభ్యులు కోదండరెడ్డి, సునీల్, రిటైర్డు ఐఏఎస్ రేమండ్ పీటర్, మధుసూదన్‌రెడ్డి అప్పగించడ జరిగిందని కమిటీ సభ్యుడు, న్యాయవాది సాధిక్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న 7 లక్షల సాదా బైనామా దరఖాస్తులను క్రమబద్ధీకరించేందుకు అవసరమైతే నూతన కమిటీ ఏర్పాటు చేయాలన్నారు.2020 అక్టోబర్ నాటి రెవెన్యూ చట్టానికి సవరణ చేస్తూ సాదా బైనామా ప్రక్రియను ఆచట్టంలో చేర్చి ఆర్డినెన్స్ జారీ చేయాలని సూచించడం జరిగిందన్నారు. ఇంకా అనేక విషయాలతో సమగ్ర నివేదికను సమర్పించినట్లు స్పష్టం చేశారు.

గ్రామీణ కళలకు పూర్వవైభవం తేవాలి

జఫర్‌గఢ్: గ్రామీణ కళలకు కళాకారులు పూర్వ వైభవం తేవాలని స్టేషన్ ఘనపూర్ మార్కెట్ మాజీ చైర్మన్ అన్నెబోయిన భిక్షపతి సూచించారు. సోమవారం ఘనపూర్‌లో ఆయన ఆర్థిక సహకారంతో డప్పుకళాకారుల డప్పులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ వైస్ ప్రెసిడెంట్ తాటికాయల రాజేందర్, జఫర్‌గఢ్–2 గ్రామశాఖ అధ్యక్షుడు నీలం రాజయ్య, సీనియర్ నాయకుడు సింగరపు వెంకట్ రామనర్సయ్య పాల్గొన్నారు.

స్వపరిపాలనతో నాయకత్వ లక్షణాలు

దేవరుప్పుల: ప్రాథమిక, ఉన్నత పాఠశాలలో నిర్వహించుకునే స్వపరిపాలన దినోత్సవాలతో విద్యార్థుల్లో నాయకత్వపు లక్షణాలు అలవడుతాయని విద్యాశాఖ మండల నోడల్ అధికారి సిహెచ్ ఉపేందర్ సూచించారు. సోమవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో హెచ్‌ఎం అంబటి అంజయ్య పర్యవేక్షణలో విద్యార్థులు స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఉపాధ్యాయులు ఉమారాణి, ఉషారాణి, స్వప్న పాల్గొన్నారు.

గడ్డి మందు తాగి యువకుడి ఆత్మహత్య

స్టేషన్‌ఘన్‌పూర్: ఛాగల్లు గ్రామానికి చెందిన మహంకాళి హరిప్రసాద్(20) ఈనెల 20న ఇంట్లో గడ్డిమందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. కాగా, సోమవారం వరంగల్ ఎంజీఎం ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందాడు. మృతుడి తండ్రి నాగరాజు ఫిర్యాదు మేరకు పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఛాగల్లుకు చెందిన నాగరాజుకు ఇద్దరు కుమారులు. కాగా చిన్నకుమారుడు హరిప్రసాద్ జులాయిగా తిరిగేవాడు. నాలుగేళ్లుగా మటన్ షాపు నిర్వహిస్తున్నాడు. వ్యాపారంలో నష్టం వచ్చిందని పలుమార్లు చెబుతూ మనస్థాపం చెందేవాడు. ఈ క్రమంలో ఈనెల 20న ఇంటిలో ఎవ్వరూ లేని సమయంలో గడ్డి మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. గమనించిన కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం వరంగల్ ఎంజీఎంకు తరలించగా సోమవారం మృతిచెందాడు. తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ సట్ల రాజు తెలిపారు.

కాంగ్రెస్ శ్రేణుల కొవ్వొత్తుల ర్యాలీ



స్టేషన్‌ఘన్‌పూర్: కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకులు



పాలకుర్తి టౌన్: ర్యాలీలో పాల్గొన్న నాయకులు

సాక్షి నెట్‌వర్క్: రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్ జూడో న్యాయ్ యాత్రను అస్సాంలో బీజేపీ శ్రేణులు అడ్డుకున్నందుకు నిరసనగా జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సోమవారం కొవ్వొత్తులతో ర్యాలీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ర్యాలీలో జై కాంగ్రెస్, జైజై కాంగ్రెస్ అంటూ నినాదాలు చేపట్టారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ శాంతియుతంగా రాహుల్‌గాంధీ చేస్తున్న యాత్రను అడ్డుకోవడం ఏమాత్రం సమంజసం కాదన్నారు. యాత్రను అడ్డుకున్న వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. నాగర బోయిన శ్రీరాములుయాదవ్, ధరావత్ రాజేష్‌నాయక్, రాపాక సత్యనారాయణ, తీగల మహేందర్, పెద్ది కృష్ణమూర్తి, యశ్వంత్‌రెడ్డి, సుధీర్, సిద్దు నాయక్, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ పట్టణ, అనుబంధ కమిటీలు

జనగామ: కాంగ్రెస్ పార్టీ పట్టణ, అనుబంధ కమిటీలకు సంబంధించి డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ఆదేశాల మేరకు షెడ్యూల్ విడుదల చేయడం జరిగిందని ఎన్నికల కమిటీ పరిశీలకులు, పీసీసీ పరిశీలకులు చెంచారపు శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఆయన మాట్లాడుతూ పట్టణంలోని 30వార్డుల్లో పార్టీతో పాటు అనుబంధ సంఘాల నిర్మాణంలో భాగంగా అన్ని సామాజిక వర్గాలకు సమాన ప్రాతినిథ్యం కల్పించాలని అన్నారు. ఈ నెల 24వ తేదీ నుంచి రోజుకు మూడు చొప్పున కమిటీలు వేయాలనిసూచించారు. 24న 1, 2, 3వ వార్డు, 25న 4, 5, 6వ వార్డు, 27న 7, 8, 9వ వార్డు, 28న 10, 11, 12వ వార్డు, 29న 13, 14, 15వ వార్డు, 30న 16, 17, 18వ వార్డు, 31న 19, 20, 21వ వార్డు, వచ్చే నెల 1వ తేదీన 22, 23, 24వ వార్డు, 2న 25, 26, 27వ వార్డు, 3వ తేదీన 28, 29, 30వ వార్డుల్లో పార్టీ, అనుబంధ కమిటీలను ఏర్పాటు చేయాలన్నారు.

పాఠశాల స్థాయి చెకుముకి సైన్స్ సంబురాలు

తరిగొప్పుల: విద్యార్థుల్లో దాగిఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో సర్వ శిక్షా అభియాన్ సహకారంతో మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో సోమవారం పాఠశాల స్థాయి చెకుముకి సైన్స్ సంబురాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సైన్స్ టాలెంట్ పరీక్షలు నిర్వహించారు. జన విజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ రవీందర్ మాట్లాడుతూ విద్యార్థుల్లో ప్రావీణ్యతలను పెంచుటకు సైన్స్ పరీక్షలు దోహదపడుతాయని అన్నారు. ప్రతీ యేటా చెకుముకి టాలెంట్ టెస్ట్ నిర్వహించడం ద్వారా విద్యార్థులకు ఎంతగానో మేలు జరుగుతుందని పేర్కొన్నారు. పాఠశాల స్థాయిలో గెలుపొందిన విద్యార్థులకు 27వ తేదీన మండల స్థాయి, అందులో ప్రతిభ కనబరచిన వారు ఫిబ్రవరి 3వ తేదీన జిల్లా స్థాయిలో నిర్వహించే టాలెంట్ పరీక్షలకు ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. ఉపాధ్యాయులుజోసఫ్ బేబి, యూసఫ్ పాషా, రజని, నర్సయ్య, అమర్‌నాథ్, ప్రవీణ్‌కుమార్ ,శ్రీనివాస్, నీరజా, సుల్తానా, సీఆర్పీ మహాలక్ష్మి, అనూష్ పాల్గొన్నారు.



ప్రశ్నపత్రాలు ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయులు

గణితంలో ప్రతిభతో విద్యార్థులకు భవిష్యత్

స్టేషన్‌ఘన్‌పూర్: విద్యార్థులు గణితంపై ఆసక్తి చూపాలని, గణితంలో ప్రతిభతో ఉజ్వల భవిష్యత్ ఉంటుందని మండల నోడల్ అధికారి కొమురయ్య, శివునిపల్లి జెడ్పీఎస్ఎస్ హెచ్‌ఎం ప్రవీణ్‌కుమార్ అన్నారు. జిల్లా గణిత ఫోరం ఆధ్వర్యంలో మండలంలోని శివునిపల్లి జెడ్పీఎస్ఎస్‌లో విద్యార్థులకు మండలస్థాయి గణిత టాలెంట్ టెస్టును సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా వారు హాజరై మాట్లాడారు. మండల స్థాయిలో ఉత్తమ ప్రతిభతో ఎంపికైన వారు ఈనెల 27న జనగామలో జరిగే జిల్లాస్థాయి గణిత టాలెంట్ టెస్టుకు హాజరవుతారని వారు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా గణితఫోరం ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, ఘన్‌పూర్ మండల అధ్యక్షుడు వి.రాధాకృష్ణ, ప్రధాన కార్యదర్శి రమామూర్తి, గణిత ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా స్థాయి గణిత పోటీలకు ఎంపిక

జనగామ రూరల్: తెలంగాణ గణిత ఫోరం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి గణిత టాలెంట్ టెస్ట్ పోటీలకు విద్యార్థులను ఎంపిక చేశామని ఫోరం మండల అధ్యక్షుడు సీహెచ్ వెంకటేశ్వర్లు తెలిపారు. సోమవారం పట్టణంలోని ధర్మకంచ బాలురు పాఠశాలలో నిర్వహించిన గణిత టాలెంట్ టెస్ట్‌లో పలు పాఠశాలల నుంచి విద్యార్థులు పాల్గొన్నారని తెలిపారు. అనంతరం పలు పాఠశాలలకు చెందిన విద్యార్థులను జిల్లాస్థాయికి ఎంపిక చేసినట్లు చెప్పారు. టీఎంఎఫ్ ఫోరం మండల ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, రవీందర్ పాల్గొన్నారు.



స్టేషన్‌ఘన్‌పూర్: గణిత టాలెంట్ టెస్టు ప్రశ్నపత్రాలను ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయులు

విద్యార్థులు పోటీతత్వాన్ని అలవర్చుకోవాలి

బచ్చన్నపేట: విద్యార్థులు చదువులో పోటీ తత్వాన్ని అలవర్చుకోవాలని, అప్పుడే భవిష్యత్‌లో రాణిస్తారని మండల నోడల్ అధికారి డీవీఎల్ఎస్ మూర్తి అన్నారు. సోమవారం శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా తెలంగాణ గణిత ఫోరం ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు మ్యాథ్స్ టాలెంట్ టెస్ట్‌ను నిర్వహించారు. విజేతలకు బహుమతులను అందించామన్నారు. హెచ్‌ఎం నీలం వేణు, టీఎంఎఫ్ జిల్లా అధ్యక్షుడు మేక లింగం, మండల అధ్యక్షుడు శ్రీనివాసులు, కార్యదర్శి కృష్ణమోహన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

లెక్కలతో చక్కటి జీవితం

జఫర్‌గఢ్: గణిత పరిజ్ఞానంతో చక్కటి జీవితం లభిస్తుందని మండల నోడల్ అధికారి ఎండీ పర్వేజ్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని హైస్కూల్‌లో గణిత ఫోరం కన్వీనర్ పెనుమాటి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో మండల స్థాయి గణిత ప్రతిభా పరీక్ష పోటీలు నిర్వహించారు. అనంతరం జరిగిన సమావేశంలో విజేతలకు బహుమతులు అందజేశారు. హెచ్‌ఎం గణేష్ రెడ్డి, ఉపాధ్యాయులు సీతారామయ్య, సదానందం, కృష్ణమోహన్, వెంకటేశ్వర్లు, వసంత, సుష్మిత ఉన్నారు.

గణితంపై ఆసక్తి పెంపొందించుకోవాలి

పాలకుర్తి టౌన్: విద్యార్థులు గణితంపై ఆసక్తిని పెంపొందించుకోవాలని తెలంగాణ గణిత ఫోరం మండల అధ్యక్షుడు ఓరుంటి రమేష్ అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి గణిత టాలెంట్ పరీక్షలు నిర్వహించి జిల్లా స్థాయికి విద్యార్థులను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం పి. శోభారాణి విజేతలకు బహుమతులు అందజేశారు. మండల గణిత ఉపాధ్యాయులు దీప ప్రవీణ్‌కుమార్, పాపయ్య, శోభ, ఆశ్లేష్ పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

చేయూత



బచ్చన్నపేట: మండలంలోని కట్కూర్ గ్రామానికి చెందిన పూర్వ విద్యార్థులు తమ తోటి స్నేహితురాలి కుటుంబానికి సోమవారం ఆర్థికసాయం అందజేశారు. గ్రామానికి చెందిన పోలోజు సుజాత, మమతల తండ్రి సత్యనారాయణ ఇటీవల మృతి చెందాడు. కాగా, తోటి ఎస్ఎస్‌సీ పూర్వ విద్యార్థులు రూ. 22 వేల సాయం బాధిత కుటుంబానికి అందించారు. సర్పంచ్ మూసిని సునీతరాజుగౌడ్, వీఎస్ఆర్ నగర్ సర్పంచ్ కోనేటి స్వామి, స్నేహితులు దూసరి సాయిబాబ, నర్సింహులు, పెద్ది సతీష్ కుమార్, శ్రీశైలం, రాంబ్రహ్మం, రవి, కరుణాకర్, నాగరాజు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

తడి, పొడిచెత్తను వేరు చేయాలి

బచ్చన్నపేట: గ్రామాల్లో పంచాయతీ సిబ్బంది తడి, పొడిచెత్తను వేరు చేసి డంపింగ్ యార్డులో వేయాలని ఎంపీడీఓ రఘురామకృష్ణ అన్నారు. సోమవారం మండలంలోని నారాయణపురం గ్రామంలోని డంపింగ్ యార్డు, పల్లె ప్రకృతి వనం, వన నర్సరీని ఆయన పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ గ్రామాల్లో ఇంటింటా చెత్తను వేరు చేసి తీసుకొచ్చేలా గ్రామస్తులకు అవగాహన కల్పించాలన్నారు. సర్పంచ్ మాసపేట రవీందర్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి దేవీ ప్రసాద్, కారోబార్ ప్రభాకర్, జీపీ సిబ్బంది పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

కొడకండ్ల: మండలకేంద్రంలోని ఉన్నత పాఠశాలలో సోమవారం టీఎస్‌యూటీఎఫ్ నూతన సంవత్సర క్యాలెండర్‌ను మండల విద్యా శాఖ నోడల్ అధికారి గ్రేస్‌కేజీయారాణి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎంలు రజియాబేగం, జక్కుల ప్రభాకర్, సునీత, రమాదేవి, వాణిశ్రీ, రామనాథ్, కరుణశ్రీ, ఉమేష్, సుధాకర్, వెంకటాద్రి, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

కార్యవర్గం ఎన్నిక

కొడకండ్ల: కొడకండ్ల దాసరి (భిక్షాటన) సంఘం నూతన కార్యవర్గాన్ని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా తిరునహరి వెంకటేశ్వరస్వామి, ఉపాధ్యక్షుడిగా మార్గం రవీందర్, ప్రధాన కార్యదర్శిగా తొండ వేణుగోపాలస్వామి, సంయుక్త కార్యదర్శిగా మార్గం నరేష్, కోశాధికారిగా తొండ రామకృష్ణ, లీగల్ అడ్వైజర్‌గా వెంకటేశ్వరస్వామి, చీఫ్ అడ్వైజర్లుగా సుదర్శనం లక్ష్మీనర్సింహాచారి, మార్గం రామస్వామిలతో పాటు తొమ్మిది మందిని ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా ఎన్నుకున్నారు.

ఆలయ నిర్మాణానికి సహకరించండి

చిల్పూరు: మండలంలోని లింగంపల్లి పంచాయతీ పరిధిలోని కొమ్ముగుట్ట వద్ద నూతనంగా నిర్మిస్తున్న హనుమాన్ ఆలయానికి భక్తులు విరాళాలు అందించి సహకరించాలని హనుమాన్ భక్త మండలి నిర్వాహకులు తుత్తురు రాజు కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయం నిర్మాణం త్వరలో పూర్తి కావొస్తుందని దాతలు ముందుకొచ్చి విరాళాలు అందజేయాలని కోరారు.